ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండి

షాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య

ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య, చిత్రంలో జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి

కుమ్మరిగూడలో బీఆర్ఎస్ చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

షాబాద్, నవంబర్ 24: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ, నరెడ్లగూడ, పోలారం, పోతుగల్, లక్ష్మారావుగూడ, వెంకమ్మగూడ, మక్తగూడ, రేగడిదోస్వాడ, తిర్మలాపూర్, ఏట్ల ఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ గ్రామాల్లో జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామాల్లో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు వారికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... ప్రతిపక్షాల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ చెబుతున్న ఆరు గ్యారంటీలు కర్ణాటకలో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఓట్ల కోసం మాయమాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు సూచించారు. చేవెళ్ల నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనకు మరోసారి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. జడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో గ్రామాలన్నీ అభివృద్ధి చెందినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు నక్క శ్రీనివాస్‌గౌడ్, శేరిగూడెం వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారుడు దేశమళ్ల ఆంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులు పి.కేతన, మంగమ్మ, ఇస్మత్‌బేగం, అనిత, శకుంతల, రాములు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు అరుణ, జముకమ్మ, సునీత, పార్వతమ్మ, ముదిరాజ్ సంఘం నాయకుడు కాసాని వెంకటేశ్‌ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పి. రమేశ్‌యాదవ్, కొత్తపల్లి వెంకట్‌రెడ్డి, హన్మంత్, శ్రీశైలంయాదవ్, విశ్వం, సింగప్పగూడెం నర్సింహులు, అవిలాశ్‌గౌడ్, బి.రవి, మల్లయ్య, పోచయ్య, కుమార్, అంజయ్య, కుమ్మరి శ్రీను, కృష్ణయ్య, ఆయూబ్, మునీర్, యాదగిరి, రాజుగౌడ్, దామోదర్‌రెడ్డి, భరత్, పాపిరెడ్డి, సంజీవ, యాదిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సత్యనారాయణగౌడ్, దినేశ్, నారాయణరెడ్డి, పాండు, శ్రీశైలంగౌడ్, వెంకట్‌రెడ్డి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

యాదయ్యను గెలిపించాలి

శంకర్‌పల్లి, నవంబర్ 24 : చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లి మున్సిపాలిటీని ఎంతో అభివృద్ధి చేసిన కాలె యాదయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటికి కోట్ల రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి చేసిన యాదయ్యకే ప్రజలు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్ శ్వేతాపాండురంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌కుమార్, పాండురంగారెడ్డి, బాలకృష్ణారెడ్డి, రఘునందన్‌రెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కాంగ్రెస్‌ను నమ్మితే ఆగమే..

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 24 : కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి ఆగం కావద్దని, అభివృద్ధి చేసే బీఆర్ఎస్ వైపు అడుగులు వేసి కారుగుర్తుకు ఓటేయాలని ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్‌కు మద్దతుగా ఫరూఖ్‌నగర్ మండలం వెల్‌జర్ల, దూసకల్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆయా గ్రామాల్లో గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఉమ్మడి ప్రభుత్వ పాలనలో ప్రజలు, నియోజకవర్గ అభివృద్ధి నాయకులు విస్మరించారని, తెలంగాణ సిద్ధించాకే రాష్ట్రవ్యాప్తంగా కనీవినీ ఎరగని స్థాయిలో అభివృద్ధిని సాధించిందన్నారు. గ్రామాలు, తండాలు, పట్టణాలు ఆదర్శంగా మారాయన్నారు. తొమ్మిదిన్నర ఏండ్లలో దేశానికే తెలంగాణను దిక్సూచిగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందన్నారు.

గులాబీమయంగా మారిన వివిధ గ్రామాలు

ఫరూఖ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వెల్‌జర్ల, దూసకల్, లింగారెడ్డిగూడ గ్రామాల్లో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే అభ్యర్థికి పూర్తి మద్దతు పలుకడంతో గ్రామాలు, తండాలు గులాబీమయంగా మారాయి. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, నాయకులు పాల్గొన్నారు.

గులాబీమయంగా మారిన గ్రామం

మొయినాబాద్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

మొయినాబాద్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మొయినాబాద్, నవంబర్ 24 : బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా శుక్రవారం మండల కేంద్రం మొయినాబాద్, హిమాయత్‌నగర్, చిలుకూరు, సురంగల్, శ్రీరాంనగర్, కనకమామిడి, చిన్నమంగళారం, అజీజ్‌నగర్, బాకారం, అమ్డాపూర్, పెద్దమంగళారం, రెడ్డిపల్లి, తోలుకట్టా, నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, ఎన్కేపల్లి, మూర్తుజాగూడ, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరి యాదవ్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూఫ్, డైరెక్టర్లు రాజుగౌడ్, రాము, భిక్షపతి గౌడ్, సర్పంచ్‌లు శ్రీనివాస్, రాఘవరెడ్డి, రవళి, స్వరూప, ఎంపీటీసీలు మల్లేశ్, ప్రభావతి, మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, బీఆర్ఎస్ లీగల్ సెల్ మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, యువత మండల అధ్యక్షుడు పరమేశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముజ్జు, నాయకులు అరవింద్, మల్లారెడ్డి, శ్రీశైలం, రాజు, సురేశ్‌యాదవ్, తిరుపతిరెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

చేవెళ్ల మండల సర్వసభ్య సమావేశం

చేవెళ్ల రూరల్, నవంబర్ 24 : చేవెళ్ల మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విజయలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పశు సంవర్ధక, ఐసీడీఎస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శివప్రసాద్, ఎంపీడీవో హిమబిందు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు, మల్కాపూర్ ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, కందవాడ ఎంపీటీసీ రవీందర్‌యాదవ్, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చేవెళ్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీలు కాలె జయమ్మ, మాలతి

చేవెళ్ల మండలంలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

చేవెళ్లరూరల్, నవంబర్ 24 : చేవెళ్ల మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నేతలు అభ్యర్థి కాలె యాదయ్య తరపున జోరుగా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని కందవాడ, నారాయణ్‌దాస్‌గూడ, ఈర్లపల్లి, ఎన్కేపల్లి, దేవునిఎర్రవల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పి.ప్రభాకర్, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీలు కాలె జయమ్మ, మాలతి, వైస్ ఎంపీపీ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహులు, బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, వనం లక్ష్మీకాంత్‌రెడ్డి, వనం మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, మండల బీసీసెల్ అధ్యక్షుడు ఎదిరె రాములు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్యరెడ్డి, రైతుబంధు సమితి అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సర్పంచ్‌లు, బీఆర్ఎస్ యువ నాయకులు సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవునిఎర్రవల్లి గ్రామంలో..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

★ Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.